నమస్తే తెలంగాణ
# రాజన్న సిరిసిల్ల
5 | కరీంనగర్, మంగళవారం 6 ఫిబ్రవరి 2024 | RAJANNA SIRCILLA

## కలిసి కట్టుగా పనిచేద్దాం..

# బీఆర్‌ఎస్‌ను గెలిపిద్దాం

- తెలంగాణ సమస్యలపై ప్రశ్నించే గొంతుక పార్లమెంట్‌లో ఉండాలి
- కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలను ఎండగడుదాం
- వాస్తవాలను ప్రజల ముందుచుదాం.. ఎన్నికలకు సన్నద్ధం చేద్దాం
- ఇప్పటికే రేవంత్ సర్కారుపై ప్రజల్లో అసంతృప్తి
- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్
- కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గాల బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలకు హాజరు

**అవేం మాటలు రేవంత్**

సీఎం రేవంత్‌రెడ్డి ఇంకా ఓ పార్టీ అధ్యక్షుడిగానే ఉన్నడు. స్థాయి మరిచి ప్రవర్తిస్తున్నడు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి మాట్లాడాల్సిన మాటాలేనా..? అబద్ధపు పునాదుల మీద ఏర్పడిన నీ ప్రభుత్వానికి పాలన చేతకాదు.



మాట్లాడుతున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, వేదికపై మేయర్ సునీల్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, తదితరులు



తిమ్మాపూర్: అల్గునూర్‌లో హాజరైన నాయకులు, కార్యకర్తలు

కరీంనగర్, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ)/ తిమ్మాపూర్ : పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి కట్టుగా పనిచేద్దామని, బీఆర్‌ఎస్‌ను గెలిపిద్దామని గులాబీ శ్రేణులకు మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రజలను ఎన్నికలకు సన్నద్ధం చేయాలని సూచించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఇపుడు మనం మళ్లీ గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. సోమవారం రేకుర్తిలోని ఓ గార్డెన్, అల్గునూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో వేర్వేరుగా జరిగిన కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గాల బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎండగట్టాలని, వాస్తవాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు నిర్దేశించారు. తాను పక్కా లోకల్ అని ప్రకటించుకున్న ఎంపీ బండి సంజయ్‌కు దిమ్మతిరిగే సమాధానం ఇచ్చారు. సంజయ్ పుట్టక ముందే తాను కరీంనగర్‌లో పుట్టానని, ఐదు జిల్లాల పరిధిలో ఉన్న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వాడినేనని స్పష్టం చేశారు. పొన్నం ప్రభాకర్, నరేంద్ర మోడీ, స్మృతి ఇరానీ ఎక్కడి నుంచి పోటీచేసి గెలిచారు? ఇటలీలో పుట్టిన సోనియా గాంధీ ఇండియా కోడలు కాలేదా..? అని ప్రశ్నించారు. సంజయ్‌కి అభివృద్ధి చేయడం చేతగాదని, కరీంనగర్‌కు ఇప్పటి వరకు ఐదు రూపాయలు తెచ్చింది లేదని, ఇలాంటి రెచ్చగొట్టే మాటలకు మాత్రం కొదువ లేదని మండిపడ్డారు. తాను ఎంపీ అయిన తర్వాత ఐదేళ్లలో 160 ప్రశ్నలు అడిగానని, 106 సార్లు మాట్లాడనని చెప్పారు. ప్రధాని మోడీని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, కరీంనగర్ స్మార్ట్ సిటీ, జాతీయ రహదారి తెచ్చానని గుర్తు చేశారు. కానీ, అధికార పార్టీలో ఉన్న బండి సంజయ్ ఈ ఐదేళ్లలో ఏం చేశారని నిలదీశారు. జిల్లాకో ఒక నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని హక్కుగా ఉన్నా తేలేదని మండిపడ్డారు. ఇది ఆయన అసమర్థతేనని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమవుతున్నని, ప్రజల్లో బీఆర్‌ఎస్‌కు సానుకూల పరిస్థితి కనిపిస్తున్నదని తెలిపారు. చేసిన అభివృద్ధిని గ్రామాల్లో చెప్పకపోవడంతోనే బీఆర్‌స్ ప్రభుత్వం చేజారిపోయిందని చెప్పారు. అబద్ధపు పునాదుల మీద గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజలకు విరక్తి కలుగుతున్నదని చెప్పారు. పార్లమెంట్‌లో తెలంగాణ సమస్యలపై ప్రశ్నించే గొంతుక ఉండాలన్నారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి.. ప్రస్తుత ఎంపీ చేసిన అభివృద్ధిపై గ్రామాల్లో చర్చ పెట్టాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినా, దానిని ప్రచారం చేసుకోకపోవడం వల్లే యువతలో వ్యతిరేకత భావం ఏర్పడిందని చెప్పారు. ఇదే అదునుగా కాంగ్రెస్ అబద్ధాలు ప్రచారం చేసి గెలిచిందని విమర్శించారు. ఆ ప్రభుత్వం ఈ యేడాది చివరి వరకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిందని, ఇంకా ఎన్నో హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకున్నా వదిలేది లేదని, అవి అమలయ్యేదాకా ప్రభుత్వంపై పోరాడుతామని హెచ్చరించారు. కరీంనగర్‌లో జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ వై సునీల్‌రావు, ఎంపీపీలు లక్ష్మయ్య, పిల్లి శ్రీలత, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, నాయకులు చల్ల హరిశంకర్, పొన్నం అనిల్ కుమార్‌గౌడ్, పెండ్యాల శ్యాంసుందర్‌రెడ్డి, పిట్టల రవీందర్, అక్బర్ హుస్సేన్.. మానకొండూర్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్, సిరిసిల్ల జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నాయకులు గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న, రావుల రమేశ్, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వినోదన్నను గెలిపిద్దాం

బీఆర్‌ఎస్‌కు జయాపజయాలు కొత్తేమి కాదు. నేటి అపజయం రేపటి విజయానికి తొలిమెట్టని పార్టీ అధినేత కేసీఆర్ తరచూ చెబుతుంటారు. ఓటమిపై సమీక్షించుకుని, మనలో ఉన్న లోపాలను సవరించుకోవాలి. పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి కేసీఆర్ ఏం చేశాడు అనే దానికంటే ఏం చేయలేదో చెప్పాలనే విధంగా ప్రజల్లో చర్చ జరుగాల్సిన అవసరం ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టును కూల్చివేసి కమీషన్ల కోసం కొత్త ప్రాజెక్టును నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నది. అందుకే కేసీఆర్‌ను బద్నాం చేసే పనిలో ఉన్నరు.



బీఆర్‌ఎస్ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తప్పక గుర్తింపు లభిస్తుంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వినోదన్నను గెలిపించుకుందాం. అందుకోసం ప్రతి ఒక్కరం శక్తివంచన లేకుండా కృషి చేద్దాం. ఆయన మనకు ఎంతో బలం. కరీంనగర్ జిల్లాకు ఆయన ఎంపీగా అవసరం. నేను మీ మధ్యనే ఉంట. నియోజకవర్గాన్ని వదిలి ఎక్కడికీ పోను. కార్యకర్తల జోలికి ఎవరన్నా వస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. ప్రస్తుతం గ్రామాలు అద్భుతంగా ఉన్నాయంటే అది నేను చేసిన అభివృద్ధే. అది మీ అందరికీ తెలుసు. అబద్ధాలు చెప్పి చెప్పి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సానుభూతితో గెలిచిండు. ఈ బూతుల ఎమ్మెల్యే నుంచి ప్రజలు అభివృద్ధిని ఆశించడం వేస్ట్.

**- కరీంనగర్, మానకొండూర్ సమావేశాల్లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

### బీఆర్‌ఎస్ సత్తా చాటాలి



కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడా హామీలను నిలబెట్టుకోలేక తంటాలు పడుతున్నది. పదేళ్ల కేసీఆర్ పాలనలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదు. కానీ, కాంగ్రెస్ గెలిచిన రెండు నెలల్లోనే నీళ్లు, కరెంట్ కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి వచ్చింది. స్వల్ప కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తున్నది. ఈ సమయంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలంతా సత్తా చాటాలి. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడాలి. రైతులకు అండగా నిలువాలి. వచ్చే వేసవిలో అన్ని చెరువుల్లో నీళ్లు నింపేలా పోరాడాలి. పాలన చేతకాక కాంగ్రెస్ నాయకులు తమ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు బీఆర్‌ఎస్‌పై ఎదురుదాడికి దిగే ప్రయత్నం చేస్తున్నరు. ఆ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుంటే గులాబీ సైనికులు ఎక్కడికక్కడ నిలదీయాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే కష్టపడి నన్ను గెలిపించారో.. ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను ఎంపీగా వినోద్‌కుమార్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది.

**-కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



కరీంనగర్: రేకుర్తిలో హాజరైన నాయకులు, కార్యకర్తలు





సిరిసిల్లలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకలు, కార్యకర్తలు

# రేవంత్‌రెడ్డి.. ఖబడ్దార్

## కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలపై మండిపడ్డ బీఆర్‌ఎస్ శ్రేణులు

- ఉమ్మడి జిల్లాలో నిరసనలు
- కరీంనగర్, సిరిసిల్లలో ధర్నాలు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ)/ కరీంనగర్ కార్పొరేషన్/సిరిసిల్ల టౌన్/ గంభీరావుపేట: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్‌ఎస్ దళం భగ్గుమన్నది. ఉద్యమనేతను కించపరిస్తే సహించబోమంటూ కదంతొక్కింది. సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలిపింది. రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, కరీంనగర్‌లోని తెలంగాణచౌక్, గంభీరావుపేట అమరవీరుల స్తూపం, మెట్‌పల్లి పాత బస్టాండ్ వద్ద నిరసనలకు దిగారు. ఎక్కడికక్కడ రేవంత్ దిష్టిబొమ్మలు దహనం చేశారు. 'రేవంత్‌రెడ్డి ఖబడ్దార్. ఇదేమీ రాజ్యం? ఇదేమీ రాజ్యం? వద్దురా కాంగ్రెస్ పాలన' అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. సీఎం సీట్లో కూర్చున్నానే సోయిలేకుండా రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష నేతలా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయాచోట్ల నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్‌ఎస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్వీ నాయకులు జక్కుల నాగరాజు, భూక్యా తిరుపతినాయక్ పాల్గొన్నారు. కాగా, సిరిసిల్లలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలపై పోలీసులు జులుం ప్రదర్శించారు. లాక్కుంటూ వెళ్లి వాహనాల్లోకి ఎక్కించారు.

# మొదలైన ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ

- పారదర్శకంగా నిర్వహిస్తున్నాం
- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 5 : పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల మొదటి స్థాయి తనిఖీ ప్రక్రియ సోమవారం మొదలైంది. ఎన్నికల సంఘం ఆదేశాలతో చేపట్టిన ఈ కార్యక్రమం ఈ నెల 9 వరకు కొనసాగనున్నది. ఈసీఐఎల్ ఇంజినీర్ల బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని 2172 బీయూలు, 1781 సీయూలు, 2124 వీవీపాట్‌లను ఐదు రోజుల పాటు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో జరిగే ఈ తనిఖీలు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈవీఎం గోడౌన్‌లో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సోమవారం ఓటింగ్ యంత్రాల తనిఖీని ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషన్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఇన్‌చార్జి డీఆర్‌వో పవన్‌కుమార్, తహసీల్దార్ రమేశ్, సూపరింటెండెంట్ చరణ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు గాలి అనిల్‌కుమార్, మడుపు మోహన్, సత్తినేని శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి, అమీన్, కల్యాడపు ఆగయ్య పాల్గొన్నారు.



ఈవీఎం యంత్రాల పనితీరు పరిశీలిస్తున్న కలెక్టర్





పెద్దపల్లిలో హాజరైన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

# ప్రజా చైతన్యమే మన ఆయుధం

- ఆ దిశగా కార్యకర్తలు పోరాడాలి
- అసత్య ప్రచారంతోనే కాంగ్రెస్‌కు అధికారం
- రేవంత్ రెడ్డి సంస్కార హీనుడు
- పెద్దపల్లి నియోజకవర్గ కార్యకర్తల మీటింగ్‌లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

పెద్దపల్లి, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): ప్రజా చైతన్యమే మన ఆయుధమని, ఆ దిశగా ప్రతి కార్యకర్తా పోరాడాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి, అసత్య ప్రచారం చేసి, అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఆ పార్టీ చేసిన మోసాలను ఎండగట్టాలని, కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటా వివరించాలని కార్యకర్తలకు సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. కేసీఆర్ తెలంగాణను సాధించి, దేశమే ఆశ్చర్యపోయేలా పదేళ్ల పాటు పరిపాలించారన్నారు. అలాంటిది గత ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలు కావడం కొంత బాధ కలిగిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని, ఇంత భారీ మోసం చేస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. ఈ సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లికి చెందిన భస్వపత్రి సంతోశ్ ప్రమాదవశాత్తూ మరణించగా వారి కుటుంబానికి ₹2లక్షల బీమా చెక్కును నిరంజన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ ఎంపీపీలు, ఎంపీపీ బాలాజీ రావు, రేణుక, నూనేటి సంపత్, జడ్పీటీసీ గంటా రాములు, నాయకులు నల్లా మనోహర్‌రెడ్డి, ఉప్పు రాజ్‌కుమార్, జడల సురేందర్, కొయ్యడ సతీశ్ ఉన్నారు.

### సమష్టిగా ఎదుర్కొందాం



తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాటు కష్టపడి పనిచేసినం. ప్రతి గ్రామాన్నీ అభివృద్ధి చేసినం. ప్రతి కుటుంబానికీ సంక్షేమాన్ని అందించినం. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని ఆ పార్టీ 50 రోజుల పాలనతోనే తేలిపోయింది. ప్రజలు, రైతులు ఆవేదనతో ఉన్నారు. వారికి ప్రతి కార్యకర్తా అండగా నిలువాలి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టద్దు. ఏ పార్టీ అభివృద్ధి, సంక్షేమం అందిస్తుందో ప్రజలకు చెప్పాలి. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు వేధింపులు, సాధింపులు ఉంటయ్. వాటన్నింటినీ సమష్టిగా ఎదుర్కొందాం. మీకు అండగా మేముంటం.

**- కొప్పుల ఈశ్వర్, మాజీ మంత్రి**

### కనకపు సింహాసనంపై శునకం రేవంత్



రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మలిచిన నాయకుడు కేసీఆర్ అయితే, అధికార మధంతో మాట్లాడుతున్న వ్యక్తి రేవంత్‌రెడ్డి. ముఖ్యమంత్రి పీఠమైన కనకపు సింహాసనంపై శునకమై కూర్చున్నడు. ఆయన రాష్ట్రం గురించి కాకుండా దేశంలో కాంగ్రెస్ పార్టీ గురించి ఆలోచిస్తున్నడు. ఈ గుంపు మేస్త్రీ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండేది కాదు. ఇప్పటికే ఆ పార్టీలో ఉన్న పది మంది సీఎం స్థాయి వ్యక్తులు ఈ గుంపు మేస్త్రీని దించేందుకు చూస్తున్నరు. తుమ్మితే ఊడిపోయే ముక్కు కాంగ్రెస్ సర్కార్. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలి. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేలా పనిచేయాలి. ఏ ఎన్నిక వచ్చినా బీఆర్‌ఎస్ అభ్యర్థులనే గెలిపించాలి.

**- బాల్క సుమన్, మాజీ ఎంపీ**

### భారీ మెజార్టీని సాధిద్దాం



వచ్చే ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేద్దాం. పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజకవర్గాల నుంచి భారీ మెజార్టీని సాధిద్దాం. కేసీఆర్ సర్కారు చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని గడపగడపకూ వెళ్లి వివరిద్దాం. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అబద్ధాలను నమ్మి మోసపోయామని ప్రజలు గుర్తించిన్రు. ఆ మోసాలకు ఓటు ద్వారానే బుద్ధి చెప్పేందుకు సిద్ధమైన్రు.

**- కోరుకంటి చందర్, బీఆర్‌ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు**

### కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత భారీ అభివృద్ధి జరిగింది. ఈ విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తించి ఇంటింటికీ వివరించాలి. ఈ యాభై రోజుల్లో కాంగ్రెస్ చేసిన ఒక్క పని కూడా లేదు. ఇప్పటి వరకు వాళ్లు చేసిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు అన్నీ బీఆర్‌ఎస్ సర్కార్ చేపట్టినవే. ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించలేదు. కేవలం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన్రు. ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలి. బీఆర్‌ఎస్ గెలుపు కోసం కృషి చేయాలి.

**- దాసరి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే**

### సంస్కారహీనుడు రేవంత్

ఎన్నికల్లో గెలుపోటములు సహజం. కానీ, సీఎం రేవంత్‌రెడ్డి అది మరిచి సంస్కార హీనంగా మాట్లడుతున్నడు. మహనీయుడు కేసీఆర్‌పై విమర్శలు చేయడం సిగ్గు చేటు. ఎన్నికల ఇష్టారాజ్యంగా హామీలు ఇచ్చి, ఇప్పుడు నెరవేర్చే సత్తా లేక రాష్ట్రం అప్పుల్లో ఉందని చెప్పడం సరికాదు. నాగార్జునసాగర్, శ్రీశైలం జలాల విషయంలో విభజన సమయంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీనే కదా.. విభజన చట్టం పరిధిలో చేర్చింది కాంగ్రెస్ సన్నాసులు కాదా..? కాంగ్రెస్ అధికారంలో ఉంటే యావత్ తెలంగాణానే ఆంధ్రాకు అప్పగించే ప్రమాదం ఉంది.

**- నిరంజన్ రెడ్డి, మాజీ మంత్రి**

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS




లక్షల మందిని చేరుకునే సలక్షణ వేదిక

అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న
కరీంనగర్ మహానగరం, పరిసర ప్రాంతాల్లో
అన్ని ప్రముఖ సంస్థల ప్రాపర్టీలు ఒకే వేదికపైన
మరియు తక్షణ రుణ సదుపాయం కొరకు
ప్రముఖ జాతీయ బ్యాంకులు కూడా
అదే వేదికపై అందుబాటులో ఉంటాయి.

9 &10 ఫిబ్రవరి, 2024
వేదిక: రెవెన్యూ గార్డెన్స్, కలెక్టరేట్ ఎదురుగా, కరీంనగర్.

Associate Sponsors
Edvenswa CENTURY
Edvenswa EPC Private Limited
Vavilalapalli, Karimnagar Cell: 9100052968
RSD RAICHANDANI SINDH DEVELOPERS
Gift Sponsor: CAFE NILOUFER
TV Sponsor: T NEWS

In Association with
OSMANI ASSOCIATES | OSMANI CONSTRUCTIONS PVT.LTD
A project by S R CONSTRUCTIONS
VEKA Smart Window Solutions UPVC Windows and Doors Knr. Cell: 9505310000,9000224322
SONY SOLAR POWER
DURO SINCE 1957
Repco Home Finance
KK ENTERPRISES
SAARADHI INFRA DEVELOPERS - KARIMNAGAR
MODI PROPERTIES
VYSHU Vision Securities Sales & Services CC Camera's & All Security Solutions
MAHA CEMENT
यूनियन बैंक Union Bank of India
Bank of Baroda
SBI

Booking Enquiry: 9182777571, 9182777022